# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in




అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 252 | హైదరాబాద్ | గురువారం | 26- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# మాది పేదల ప్రభుత్వం

- పేదలకు అనుకూలంగా నిర్ణయాలు
- మెదక్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్
- వనదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు



మెదక్,ప్రజాక్షేత్రం

వందేళ్లు పూర్తిచేసుకున్న మెదక్ చర్చికి దేశస్థాయిలో గుర్తింపు ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు విజ్ఞప్తి మేరకు మెదక్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించామని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఇక్కడికి వచ్చానని.. సీఎం హోదాలో మళ్లీ వస్తానని అప్పట్లో మాటిచ్చానని రేవంత్‌రెడ్డి గుర్తుచేసుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధికంగా లబ్ది చేకూరుతుందన్నారు. ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10లక్షలకు పెంచామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని సీఎం వివరించారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏసు మిగతా 2లో...

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కింది

- మహిళలను ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది : ఎమ్మెల్సీ కవిత
- ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30 వేలు బాకీ పడిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ఏడాది పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయని విమర్శ



హైదరాబాద్ డిసెంబర్ 25 (ప్రజాక్షేత్రం):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మెదక్ చర్చిని సంప్రదించిన ఆమె అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయన్నారు. మహిళలను ఈ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఆ హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30 వేలు బాకీ పడిందన్నారు. పద్దెనిమిదేళ్లు నిండిన ఆడపిల్లలకు ఇస్తామన్న స్కూటీ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది మిగతా 2లో..

# ఈ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ డిసెంబర్ 25(ప్రజాక్షేత్రం):

నల్లగొండ జిల్లా కేంద్రాల్లో పలు చర్చిలలో క్రిస్టమస్ వేడుకల ఘనంగా జరిగాయి. క్రిస్టమస్ వేడుకలలో ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని, క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ప్రపంచం మొత్తంలో ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్టమస్ పండుగ అని అన్నారు. నిరుపేదలకు అండగా ఉంటూ సహాయం చేయాలని తెలిపారు. లేప్రసి వారికి చాలా మంది మిగతా 2లో...

# ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

- బతికినన్న రోజులు అంబేడ్కర్‌ను అవమానించిన కాంగ్రెస్
- వాజ్‌పేయ్ శతజయంతి వేడుకల్లో కేంద్రమంత్రిలు కిషన్‌రెడ్డి, బండి



హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేడ్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేడ్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేడ్కర్‌ను ఎందుకు విస్మరించిందో మిగతా 2లో...

# హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్

- కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానం తీసుకొస్తున్నం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్, ప్రజాక్షేత్రం:

హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, జాతీయ స్థాయిలో పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకోడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించిందని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2030 నాటికి స్వచ్ఛమైన, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో మిగతా 2లో...

# మిత్రపక్షాల మధ్య మరింత సమన్వయం

- నడ్డా నివాసంలో ఎన్డీఏ పక్షాల భేటీ
- అమిత్ షా, చంద్రబాబు తదితరుల హాజరు



ఢిల్లీ, ప్రజాక్షేత్రం:

పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్టు తెలిసింది. వాజ్‌పేయీ శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును మిగతా 2లో...

# క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం
# తోటివారిని ప్రేమించండి

- తోటి వారికి ఉపకారం చేయండి : మాజీ మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, ప్రజాక్షేత్రం:

ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, కరుణ, శాంతి ఇతరుల పట్ల చూపించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుం దని పేర్కొన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నా రు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయం డి. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవు తుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు. దేశంలో క్రిస్మస్ మిగతా 2లో...

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
గురువారం 26 డిసెంబర్ 2024

# మాది పేదల ప్రభుత్వం

మెదటిపేజీ తరువాయి

భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేళ్లు పూర్తి చేసుకున్న మెదక్ చర్చి గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. చారిత్రక చర్చి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. అలాగే మెదక్ చర్చితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తుచేశారు. శతాబ్ది ఉత్సవాలు, భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇక్కడకు వచ్చానని తెలిపారు. తమది పేదల ప్రభుత్వమని.. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలో దళితులు, గిరిజనులకు మేలు జరుగుతోందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొంగులేటి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు.కాగా.. మెదక్ పర్యటనలో





భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. సీఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు వన దుర్గాదేవిని దర్శించుకున్నారు.

ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మెదక్ చేరుకున్న సీఎం రేవంత్.. అక్కడ ఏడుపాయల వనదుర్గా భవాని ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మెదక్ చర్చికి చేరుకున్నారు. అక్కడ చర్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆపై అక్కడ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కింది

మెదటిపేజీ తరువాయి

పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే మహిళలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. హామీలపై మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తారన్నారు. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలు కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలకు మద్దతు ధర పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి రేషన్ బియ్యం ఇవ్వాలన్నారు.

## మిత్రపక్షాల మధ్య మరింత సమన్వయం

మెదటిపేజీ తరువాయి

ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్టు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్టు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గ్టటెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్‌ఎల్‌ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహ్, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## త్వరలో అతిషి అరెస్టు చేసే అవకాశం : కేజ్రీవాల్




న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం

ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. త్వరలో ఢిల్లీ సీఎం అతిశీని అరెస్ట్ చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేజ్రీ ట్వీట్ పెట్టారు. త్వరలో జరగబోయే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆప్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం మహిళా సమ్మాన్ యోజన, సంజీవన యోజన పథకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకాలు ప్రకటిండచం కొందరికి నచ్చలేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం అతిశీని తప్పుడు కేసులో అరెస్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. అంతకంటే ముందు పలువురు ఆప్ నేతల ఇళ్లలో సోదాలు జరగొచ్చని పేర్కొన్నారు.

## ఈ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం

మెదటిపేజీ తరువాయి

క్రైస్తవులు సేవ చేశారు. పొరుగు వారిని ప్రేమించే నినాదం పాటిస్తే యుద్ధాలు ఉండవు అని సూచించారు. బైబిల్ చదువుతే అందరూ మారిపోతారని, ఉచితంగా ప్రజలందరికీ జిల్లాలో వైద్య సేవలు అందేలా చేస్తానని తెలిపారు. ఈ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం అని, అన్ని కులాలను, మతాలను విలువిచ్చే ప్రభుత్వం అని అన్నారు. నల్లగొండ పట్టణాన్ని అందమైన నగరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో బెంగుళూరు, ఢీల్లి లో దొరికే వైద్య సేవలు నల్లగొండలో అందించే దిశ మంత్రి కృషి చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ కౌన్సిలర్ల పాస్టర్లు పాల్గొన్నారు.

## హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్

మెదటిపేజీ తరువాయి

తెలంగాణ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందన్నారు. 2023-24లో 15,623 మెగావాట్లు, 2027-28లో 20,968 మెగావాట్లు, 2034-35లో 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2024పై వచ్చే నెల 3న హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో వాటాదారుల సమావేశం నిర్వహిస్తున్నామని భట్టి తెలిపారు.

## సీఎంతో నేడు టాలీవుడ్ ప్రముఖుల భేటీ

- కమాండ్ కంట్రోల్ వేదికగా సమావేశం
- చిరంజీవి తదితరులు హాజరు కానున్నట్లు సమాచారం

హైదరాబాద్,ప్రజాక్షేత్రం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టాలీవుడ్ సినీ ప్రముఖులు సమావేశానికి అపాయింట్‌మెంట్ ఖరారు అయింది. గురువారం ఉదయం 10.00 గంటలకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశం కానున్నారు. టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతోపాటు పలువురు నిర్మాతలు, దర్శకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.ఇక ప్రభుత్వం తరఫున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా తదితరులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా సినిమా పరిశ్రమల సమస్యలే ఎజెండాపైనే చర్చ జరగనుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కానీ అల్లు అర్జున్ ఎపిసోడ్ నేపథ్యంలో రేపటి భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది.అల్లు అర్జున్, రష్మిక జంటగా నటించిన పుష్ప 2 డిసెంబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే డిసెంబర్ 04వ తేదీ రాత్రి ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్‌లో ప్రీ రిలీజ్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ చిత్రాన్ని అభిమానులతో వీక్షించేందుకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది. దీంతో రేవతి అనే మహిళ చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కిమ్స్ ఆసుపత్రిలో శ్రీతేజ్ చికిత్స పొందుతున్నాడు. మరోవైపు ఈ వ్యవహారంలో హీరో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ క్రమంలో అతడిని పోలీసులు అరెస్ట్ చేసి.. జైలుకు తరలించారు. దీంతో అతడు కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ మంజూరు అయింది. దీంతో అల్లు అర్జున్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసెంబ్లీలో సైతం ఈ వ్యవహారంపై తీవ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు. నేపథ్యంలో పుష్ప 2 చిత్రం విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లతోపాటు ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసులు సైతం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకోవైపు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను టాలీవుడ్ పరిశ్రమకు చెందిన వారు పరామర్శిస్తున్నారు.

## క్రిస్మస్‌తో శాంతి, సౌభ్రాతృత్వం, సహనం
# తోటివారిని ప్రేమించండి

మెదటిపేజీ తరువాయి

పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవ శాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

మెదటిపేజీ తరువాయి

సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయీ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చిత్రపటానికి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడారు. వాజ్‌పేయీ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పని చేశారని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా.. ప్రజాతీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్తున్న పార్టీ భాజపా అన్నారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అబద్దాల్లో ఆ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చున్నారు. బడుగు, బలహీనవర్గాలు ప్రధాని నరేంద్ర మోదీకి (ఖఓ ఓనీటతి) మద్దతుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్యూనిస్టు వేషాన్ని వేసుకొని ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని భాజపా ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని చెప్పారు. ఆ పార్టీ నేతలు భాజపా, కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. దేశానికి వెన్నుపోటు పొడిచి.. మీడియా ముందుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తానంటే ఎవరు నమ్మరని ఎద్దేవా చేశారు. సైనికులను కూడా కాంగ్రెస్ పార్టీ అవహేళన చేసి మాట్లాడుతోందని మండిపడ్డారు.

# ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

- పోలవరం సమా పలు అభివృద్ధి పథకాలపై చర్చ
- బడ్జెట్‌లో ఎపికి కేటాయింపులు పెంచాలని వినతి
- 8న రైల్వేజోన్ శంకుస్థాపనకు ప్రధానికి ఆహ్వానం

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోడీని సీఎం కోరినట్టు తెలిసింది. గత ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పోలవరం ప్రాజెక్టు పనుల్లో పురోగతిని చంద్రబాబు వివరించినట్టు సమాచారం. దాదాపు గంటకు పైగా ప్రధానితో చంద్రబాబు సమావేశం కొనసాగింది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశంలో పలు అంశాలు చర్చించారని సమచారం. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై భేటీలో చర్చించినట్టు సమాచారం. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ అయ్యేందుకు వెళ్లారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ ఏపీలో పర్యటించనున్నారు. జనవరి 8న ప్రధాని మోడీ ఏపీ పర్యటనకు రానున్నారు. రూ. 85 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిసింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విశాఖ రైల్వే జోన్‌కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో ఎన్టీపీసీ నిర్మించే ఏపీ జెన్కో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. నవంబరులో జరగాల్సిన ప్రధాని పర్యటన తుఫాన్ కారణంగా వాయిదా పడడంతో శంకుస్థాపనలు నిలిచిపోయాయి. తాజాగా జనవరి 8న ప్రధాని మోడీ అనకాపల్లి జిల్లా పర్యటన ఖరారైంది. ప్రధాని పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి లోకేష్‌తో పాటు, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ పర్యవేక్షిస్తున్నారు. శంకుస్థాపనల కార్యక్రమంలో ప్రధానితో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొననున్నారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం మండలంలో పూడిమడకలో ఎన్టిపిసి నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ హబ్‌తో పాటు, మరికొన్ని ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు చేయనున్నారు. సుమారు రూ.85 వేల కోట్లతో నిర్మించే ఈ



ప్రాజెక్టు ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. విశాఖను గ్రోత్ హబ్‌గా కేంద్రం ప్రకటించింది. ఇదిలా ఉండగా.. ఏపీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఢిల్లీలో ప్రధాని సహా కేంద్ర మంత్రులతో వరుస భేటీలు నిర్వహిస్తు?న్నారు. ప్రధాని మోడీతో సీఎం సమావేశమయ్యారు. పలు అంశాలను చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఏపీ పర్యటనకు రావాలని ప్రధాని మోడీని స్వయంగా ఆహ్వానించినట్లు సమాచారం. పోలవరం నిర్మాణం వేగంగా జరిగేలా ఆర్థిక వనరులు సమకూర్చాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఇతర ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహకారం అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. పలు ఇతర ప్రాజెక్టులకు కూడా ఆర్థిక సహకారం పై ప్రధానికి వివరించారు. అంతకు ముందు ఢిల్లీలోని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార నివాసానికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ విచ్చేశారు. సీఎం చంద్రబాబుతో రైల్వే మంత్రి భేటీ అయ్యారు. ఏపీలోని పలు రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఆర్మూర్ నియోజవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి



**నిజామాబాద్ డిసెంబర్:25(ప్రజాక్షేత్రం):**

ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి క్రిస్టియన్స్ పండగ అయిన క్రిస్మస్ వేడుకలలో బుధవారం చర్చి లో హాజరయ్యారు.ఈ సందర్భంగా క్రిస్టియన్స్ సోదరి సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్డు మంజూరు

- ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు.
- తోగర్‌పల్లి 6వ వార్డులో ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు.



**కొండాపూర్ ప్రజాక్షేత్రం డిసెంబర్ 25**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మంజూరు అయిన ఎన్ఆర్ఈజీఎస్ 5 లక్షల నిధులతో తోగర్ పల్లి గ్రామం లోని 6వ వార్డు లో సీసీ రోడ్డు పనులు పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ చైర్మన్ నిర్మల రెడ్డి, సహకారంతో రోడ్డు మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు,యు. ప్రభాకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ వల్ల అభివృద్ధి పనులు చక చక జరుగునయన్నారు.రాబోయే మరో సంవత్సంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ సోమ్మానోలా, నర్సిములు, కిష్టయ్య,పంతులు, మసానోల, శీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి




**భీంగల్ డిసెంబర్:25(ప్రజాక్షేత్రం):**

భీంగల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగాఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం సందర్శించారు.పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన కేసులకు సంబంధించిన ఫైల్ లను పరిశీలించి, పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో భీంగల్ సీఐ పి.నవీన్,ఎస్ఐ జి మహేష్ ,ఏఎస్ఐ అబ్దుల్ సత్తార్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవం



**నిజామాబాద్ డిసెంబర్:25(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండలం గుత్ప గ్రామంలో అయ్యప్ప స్వామి అరట్టు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాములు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామికి అభిషేకం చేసి భక్తి పాటలతో శోభాయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధికంగా అయ్యప్ప స్వాములు పూజలో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు అరటి మహోత్సవానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సంజీవ్,శేఖర్, మధు,ప్రవీణ్, నరేందర్, దిలీప్,సాయిరెడ్డి,శ్రీనివాస్,నరేష్,రాజేష్,మహేష్, అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దేముల్ ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

**పెద్దేముల్ డిసెంబర్ 25(ప్రజాక్షేత్రం):**

యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలోని మెథడిస్ట్ చర్చి ఆవరణలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి శాలువా పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్ 25 అంటే ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే గొప్ప పండగ అని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వైభవంగా జరుపుకునే పండగ ఏదని చిన్న పిల్లాడిని అడిగిన క్రిస్మస్ పండుగ అని సమాధానం ఇస్తారు. అలాంటి గొప్ప చరిత్ర కలిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషమని ఆయన తెలిపారు. సర్వలోక







పాపాల నిమిత్తం తన ప్రాణాల అర్పించి.. ప్రపంచానికి గొప్ప సందేశాన్ని అందించారు అని ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు అంటేనే ప్రేమ, శాంతి సమాధానం అనే పదాలకు నిలువెత్తు నిదర్శనమని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరు ఏసుక్రీస్తు అడుగుజాడలో నడిస్తే ఈ సమాజంలో ఎలాంటి ఘర్షణలకు తావుండదని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో నూతన చర్చ్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. నూతన చర్చి నిర్మించే వరకు తప్పకుండా నేను సహాయ సహకారాలు అందిస్తానని దానికోసం ఎంత ఖర్చయినా భరించి, చర్చి నిర్మించేందుకు తోడ్పాటు అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ఏసురత్నం,చర్చి లెమన్ సామెల్, మెథడిస్ట్ చర్చ్ సభ్యులు..రోంపల్లి మల్లయ్య, ఎర్ర రవీందర్, డి రాజరత్నం, వెంకటయ్య, టిపిసిసి కార్యదర్శి దారాసింగ్, టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభ రాణి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక్కా నర్సింలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, కోళ్ల పెంటప్ప, ఘాజీపూర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్ర బాలప, ఉప సర్పంచ్ గోపాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మెథడిస్ట్ సంఘ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు పుట్టుకకు 1600 ఏళ్ళ క్రితమే చారిత్రక ఆధారాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 24(ప్రజాక్షేత్రం):**

యేసు క్రీస్తు పుట్టుకకు 1600 ఏళ్ళ క్రితమే చారిత్రక ఆధారాలను ప్రవచన గ్రంధాలు మానవాళికి బయలుపరచాయని రైట్ థియాలజీ ఫోరం (ఆర్.టి.ఎఫ్) హైదరాబాద్ దైవవిజ్ఞాన శాస్త్ర (థియోలజీ) అధ్యాపకుడు తిమోతి ముత్యాల అన్నారు. ఐదు అద్భుతాలు మానవ జాతికి ఆయన పుట్టుకకు ముంగుర్తులుగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మద్దిలపాలెం కొత్త రేసపువానిపాలెం క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్ (క్యూఎంబీ) చర్చ్ లో మంగళవారం సాయంత్రం స్నేహితుల క్రిస్మస్ వేడుక ఘనంగా జరిగింది. 75 వసంతాల సుదీర్ఘ శరిత్ర కలిగిన క్వర్క్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ కి చెందిన క్రైస్తవులు తమ క్రైస్తవేతర మిత్రులు శ్రేయోభిలాషులను సంఘానికి ఆహ్వానించి క్రిస్మస్ సందర్భంగా తమ విశ్వస జీవితానికి సంబంధించిన సత్యాలు సంతోషాలు వారిలో పంచు కొని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా క్రైస్తవ జీవన విధానాన్ని వివరించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం . అనంతరం ప్రేమ విందు ఆరగించి క్రీస్తు ప్రేమను వారికి పంచడం ఈ పండగ ఉద్దేశం. క్రిస్మస్ కు ఒక రోజు ముందు స్నేహితుల క్రిస్మస్ జరుపుకునే ఆనవాయితీ ఈ సంఘంలో కొన్ని గత కొన్ని దశాబ్దాలుగా నెలకొని ఉంది. కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైనప్రముఖ థియోలజీ ప్రొఫెసర్ తిమోతీ ముత్యాల మాట్లాడుతూ సృష్టిలో ఉత్కృష్టమైనదిగా చరిత్రలో విశిష్టమైనదిగా యేసు క్రీస్తు ప్రభువు జననం కాల పరీక్షలకు నిలవడానికి గల కారణాలు ఆయన వివరించారు. దేవ దూతలు ముందే రాజుకు కుటుంబంవారికి తెలియపర్చడం, లోక రక్షకుడు పుట్టాడని తెలిపే నక్షత్రం ఆకాశంలో కనిపించడం, గొడ్రాలైన పండుముసలి ఎలీసబెతు గర్భంధరించడం యోహానును కనడం ఆయన యేసురాక కోసం బిగ్గరగా ప్రకటించడం, కన్యక గర్భం ధరించి కుమారుడ్ని (ఏసుక్రీస్తు) కనడం ఆయన లోకానికి రక్షకుడు కావడం. ఈ విషయాన్నీ ఆయన పుట్టుకకు 1600 ఏళ్ళ క్రితమే ఆయా కాలాల్లోని ప్రవక్తల ద్వారా లో కానికి బయలుపడటం. ఆకాశంలో కనిపించిన వింతైన నక్షత్రాన్ని పరిశీలించడానికి బెత్లహేమునకు తూర్పుదేశపు జ్ఞానులు వెళ్ళారని ఇది బైబిల్ చెబుతోంది. ఆ తూర్పు దేశపు జ్ఞానుల్లో భారతీయ శాస్త్రజ్ఞులు కూడా ఉండి ఉంటారని వారికి గల ఖగోళ జ్యోతిష్య పరిజ్ఞానం అందుకు నిదర్శనమని తాను నమ్ముతున్నానన్నారు. ఒక్క బైబిల్లో మాత్రమే నశించి పోతున్న మనిషిని వెతకడానికి శాంతి సమాధానాలు లేక



సంబంధమైన పాప జీవితంలో ఉన్న వారిని రక్షించడానికి ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడని చెప్పింది. ఆయన నిజమైన స్నేహితుడిగా ప్రతి ఒక్కరు భావించాలని ఆయన అన్నారు. ప్రారంభంలోసండే స్కూలు బాలబాలికలు యవ్వనస్తులు తమ నైపుణ్యాల ద్వారా క్రైస్తవ్యం లోని లోతైన భావాలను వివరించారు. చర్చ్ సీనియర్ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ జి స్టీవె పీటర్, పాస్టర్ చార్లీ మోజెస్, సాగర్ నగర్ సంఘకాపరి ఎండీవీ ప్రసాద్, సంఘ అధ్యక్షులు టి ఐజక్ కార్యదర్శి కె. ఇశ్రాయిల్, కోశాధికారి జి భాస్కర రావు తదితర సంఘ ప్రజలు కార్యక్రమ నిర్వహణలో ముఖ్య భూమిక పోషించారు . విశేషసంఖ్యలో హాజరైన సభ్యులు వారి స్నేహితులు శ్రేయోభిలాషుల కుటుంబాలతో కేంబి చర్చ్ లో సందడి నెలకొంది.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**అశ్వారావుపేట డిసెంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుంచి 9 ద్విచక్ర వాహనాలను దొంగిలించిన వ్యక్తిని అశ్వారావుపేట పోలీసులు పట్టుకున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. పట్టణంలోని భద్రాచలం రోడ్లో ఎస్సై యాయాతి రాజు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. అశ్వారావుపేటకు చెందిన సరిపల్లి నరసింహారావు అనే వ్యక్తి బైక్పై అనుమానస్పదంగా ఉండటంతో పట్టుకుని విచారించగా ద్విచక్ర వాహనం దొంగిలించినట్లుగా తేలిందన్నారు.



### అనకాపల్లి ఎం.పీ కార్యాలయంలో ఘనంగా మాజీ ప్రధాని

# అటల్ బిహారీ వాజపేయి శతజయంతి వేడుకలు




**అనకాపల్లి, డిసెంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శతజయంతి వేడుకలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణం లో ఉన్న ఎం.పీ క్యాంపు కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనకాపల్లి జిల్లా కార్యవర్గం మరియు ప్రధాన నాయకులుతో కలసి ముందుగా వాజపేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ మాట్లాడుతూ వాజపేయి విలక్షణమైన రాజకీయాలకు గుర్తుగా దేశవ్యాప్తంగా సుపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.వాజ్‌పేయి గారు భారతదేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని, దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని, ప్రోక్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజీ, గ్రామీణ సడక్ యోజన ఆయన చలువేనని ప్రత్యేకంగా కొనియాడారు.

అంతేగాక పార్లమెంట్‌లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వా నికి మద్దతి చ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవ హరించి పద విని కోల్పోయిన మహనీయుడు వాజ్‌పేయి అని కీర్తించా రు.అదేవిధంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో వాజ్ పేయి నడిచారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను తూచ తప్పకుండా అమలు చేస్తున్న వ్యక్తి గౌరవ ప్రధాని నరేంద్రమోదీ అని తెలియ జేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ బాబు, పట్టాభి ప్రసాద్,జిల్లా యువమోర్చ అధ్యక్షులు గేదల స్వరూప్, అసెంబ్లీ కన్వినర్ బొడ్డేడ నాగేశ్వరావు, ఊడా రమేష్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు




**కొండాపూర్ ప్రజాక్షేత్రం డిసెంబర్ 25**

ఏసుక్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం కొండాపూర్ మండలం గ్రామాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పంపిణీ చేసిన కేక్ లు కట్ చేసి పంపిణీ చేశారు. ప్రజలకు చీకటి నుంచి వెలుగుపంచడమే తన జీవితపరమార్థమని యేసు పేర్కొన్నట్లు వివరించారు. అనంతరం క్రిస్మస్ ట్రీ, స్టార్ వెలిగించి క్రిస్మస్ తాతా ప్రదర్శన, చిన్నారుల ఆటపాటల ప్రదర్శన ఆకట్టుకుంది.

## పీవీ సింధు రిసార్ట్స్ విశేషాలివే..?

**హైదరాబాద్,డిసెంబర్ 25 ప్రజాక్షేత్రం:**

బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు హైదరాబాదీ వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఆ జంట ఉదయ్‌పూర్‌లోని ఓ రిసార్టులో పెళ్లాడారు. ఆ వెడ్డింగ్ వేదిక గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. చాలా విలాసవంతమైన, ప్రత్యేకమైన రఫేల్స్ ఉదయ్‌పూర్ రిసార్టులో సింధు పెళ్లి జరిగింది. ఆ కళ్యాణ వేదిక ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్‌గా మారింది. సుందరమైన ప్రదేశంలో ఉన్న ఆ ఫైవ్ స్టార్ స్పాట్.. సింధు జీవితంలో ఓ ప్రత్యేకంగా నిలిచింది. 21 ఎకరాలు ఉన్న ఆ ప్యాలెస్ .. ఫ్రెంచ్ ఆల్ట్రా లగ్జరీ బ్రాండ్ రఫేల్స్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రాపర్టీగా గుర్తింపు ఉన్నది. సింగపూర్‌కు చెందిన రఫేల్స్ హోటల్ కూడా ఆ వేదికలోనే ఉన్నట్లు తెలిసింది. ఉదయ్ సాగర్ చెరువు మధ్యలో ఆ హోటల్ ఉంది. అరావలీ పర్వత అందాలు అక్కడ పర్యాటకుల్ని అమితంగా ఆకర్షిస్తుంటాయి. రిసార్టులోని వృక్షాలు,జంతువులు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి. ఆ ఖరీదైన హోటల్‌లో ఒక రాత్రి అకామిడేషన్ సుమారు లక్ష వరకు ఉంటుందని భావిస్తున్నారు. ప్రైవేట్ పూల్స్, ఆర్ట్‌వర్క్స్, లాన్లు.. ఎంతో ప్రత్యేకంగా, ఆకర్షణీయంగా ఉంటాయి. యురోప్‌కు చెందిన పల్లాడియన్ ఆర్కిటెక్చర్ స్టయిల్‌లో ఆ హోటల్ ప్రాపర్టీని డెకరేట్ చేశారు. రాజ్‌పుత్-మొఘల్ ప్రావీణ్యం కూడా ఆ హోటల్ అందాల్లో కనిపిస్తుంది. చాలా లగ్జరీ రూమ్‌లు, సూట్‌లు ఉన్నాయి. డైనింగ్, స్పా, రఫేల్స్ లాంగ్ బార్, రైటర్స్ బార్ ఉన్నాయి. క్రికెటర్ హార్దిక్ పాండ్యా, అతని మాజీ భార్య నటాషా స్టాన్‌కోవిక్.. గత ఏడాది ఈ హోటల్‌లోనే తమ వెడ్డింగ్ స్మృతులను గుర్తు చేసుకున్నారు.

# మున్సిపాలిటీ వద్దు గ్రామ పంచాయితీలే ముద్దు

- గ్రామాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- గ్రామాల్లో పెద మధ్యతరగతి వారే ఎక్కువ
- బంజారాహిల్స్ లో కట్టే టాక్స్ గ్రామాల్లో కట్టల?

**మొయినాబాద్ డిసెంబరు: 25 (ప్రజా క్షేత్రం)**

మండలంలోని ఏడు గ్రామాలను మున్సిపాలిటీగా ప్రకటించడం తెలిసిన విషయమే. గ్రామాల్లో ఉన్న నాయకులు పార్టీలకు అతీతంగా నిరసన వ్యక్తం చేస్తున్నరు మొయినాబాద్ లో పలు మార్లు బిఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు.అదే విధంగా యేన్కేపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పార్టీలకు అతీతంగా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది. మీడియాతో కుమ్మరి రాము మాట్లాడుతూ మున్సిపాలిటీగా కొలువుతీరిన పలు గ్రామాలను అభివృద్ధి అలాగే గాలికి వదిలేసింది ఎక్కడి రోడ్లు అక్కడే గుంతలమయంగా మారిన తగు చర్యలు తీసుకోవడం విషయంలో మున్సిపాలిటీలు విఫలం అయ్యాయి గ్రామ ప్రజలకు కూడా పెద వాళ్ళు ఉన్నారు.బంజారాహిల్స్ లో కట్టే టాక్స్ ఇక్కడ కట్టాలంటే సంపన్నులు ఎవ్వరూ ఉండరు కాబట్టి ప్రభుతం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కుమ్మరి రాము బిఆర్ఎస్ నాయకులు ,కావాలి రమేష్ (మాజీ ఉప్ప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ




సీనియర్ నాయకులు),పెంద్యాల శ్రీనివాస్ (బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు), ఎల్గని చంద్రవసు గౌడ్ ,ఎల్గని సత్యనారాయణ గౌడ్, అల్లం సత్యనారాయణ గౌడ్, ఇదులకంటి రవి తెలంగాణ ఉద్యమ కరుడు,ముదిగొండ సురేష్ యాదవ్, వడ్డే కృష్ణ చేవెళ్ల జయరాజ్,డప్పు ప్రేమిల బిఆర్ఎస్ మాజీ మహిళా అధ్యక్షురాలు, డా' మహిపాల్ , యెంగని మల్లేష్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) కావాలి దర్శన్, కుమ్మరి సాయికిరణ్,చేవెళ్ల ప్రవీణ్ ,వెంకట్ ,నని మరియు తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బైక్ రేస్ బెట్టింగుల కధతో బైక్ రేస్ సినిమా

-"బైక్ రేస్" ఫస్ట్‌లుక్ విడుదల
- దర్శకుడు ఉదయ్ కుమార్

**విశాఖపట్నం, డిసెంబర్ 25(ప్రజాక్షేత్రం):**

ఫిల్మిస్ట్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న బైక్ రేస్ సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేశారు ఈ మేరకు పెదవాల్తేరులో గల అన్నపూర్ణ కాంప్లెక్స్ లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో భాగంగా మూవీ టీమ్ సభ్యులుదర్శకుడు నిర్మాత,నటీనటులు కలిసి పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా దర్శకుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తమ కొత్త సినిమా పేరు బైక్ రేస్ అన్నారు ఇది వైజాగ్ లో చిత్రీకరించబడిన ఒక వినూత్న కథ అని తెలిపారు సీనియర్ నటులు సుధా,కాశీ విశ్వనాథ్,జయలక్ష్మి వంటి నటీ నటులు ఈ చిత్రంలో పలు కీలక పాత్రలు పోషిస్తున్నారు అన్నారు. హీరో వినయ్ ఆదిత్య, హీరోయిన్ దేవి ఇతర నటులు అందరూ అద్భుతంగా పని చేస్తున్నారుని ప్రశంసించారు కాగా హీరో వినయ్ అదిత్యకు ఇదే తొలి సినిమా అని, హీరోయిన్ దేవి మాత్రం గతంలో సారంగదర సినిమాలో నటించారని తెలిపారు ఇందులో హీరో ఒక బైక్ రేశర్ అని ఆయన బైక్ రేష్ లు చేస్తూ, బెట్టింగులు చేస్తుంటారు అన్నారు ఈ కదాంశం నేపద్యంలో సినిమా నడుస్తుంది అన్నారు కాశీవిశ్వనాథ్,సుధ హీరో తల్లిదండ్రులు పత్రాలు పోషించారు అన్నారు సాధారణంగా తల్లిదండ్రులు పిల్లలు కష్టంలో వుంటే అడుకుంటారని ఇందులో మాత్రం తల్లిదండ్రులు కొడుకు జీవితంలో కాశతలను ధైర్యంగా ఎదుర్కోవాలిని చెబు తారని దర్శకుడు వివరించారు. ఈ సినిమా కేవలం 12 రోకుల్లో ఇప్పటికే 60 శాతం పూర్తయింది అన్నారు ఈ చిత్రం ప్రొడ్యూసర్ లంకా కృష్ణ పుట్టినరోజు



సంద ర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేస్తున్నాముని వివ రించారు సినిమాను 2025లో ప్రేక్షకుల ముందుకు తీసు కొస్తున్నాం మీ అందరి ఆశీర్వాదం కోరుకుంటున్నాను అన్నారు తన గత చిత్రాలు తస్మాత్ జాగ్రత్త ఎంత పని చేసావ్ చంటి ఆద రించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రొడ్యూసర్ లంకా కృష్ణ మాట్లాడుతూ"మా టీమ్ అందరికీ ధన్యవాదాలు అన్నారు ఈ సినిమా నేటి యువతతో పాటుగా ప్రతి ఒక్కరికి నచ్చుతుందని నమ్మకం ఉందని పేర్కొన్నారుతన పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేయడం చాలా ఆనందంగా వుందని దర్శకుడు ఉదయ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు మీడియా సమావేశంలో ఎంత పని చేశావు చంటి సినిమా హీరో శ్రీనివాస్ చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ


- బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో
- దిశ కమిటీ మెంబర్స్ వడ్ల నందు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25( ప్రజాక్షేత్రం):**

ఆలంపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో, భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పయ్ శతజయంతి జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్, భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబెర్ "వడ్ల నందు".ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నరోత్తంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా ధార్మిక్ సెల్ ఇంచార్జ్, దిశా కమిటీ మెంబెర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పాండుగౌడ్, వివేకానంద రెడ్డి, శివరాజ్, మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి, తడ్కల మోహన్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**భీంగల్ డిసెంబర్ : 25 (ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండలంలోని పురానిపేట్ గ్రామంలో బుధవారం ముత్యాల సునీల్ కుమార్ చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పలు బాధితులకు అందించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొదిరే స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో దైడి సురేష్,సీరం అనుసాగర్, శివ క్రాంతి,తోట గణేష్, మోహన్,ఎల్లోళ్ల సాయమ్మ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని వాజ్పేయి శత జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు

**నిజామాబాద్ డిసెంబర్:25(ప్రజాక్షేత్రం):**

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలూర్ మండలం లోని భారతీయ జనతా పార్టీ ఆలూర్ మండల అధ్యక్షులు కొత్తూరు గంగాధర్(గిరీష్) ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కొత్తూరు గంగాధర్ మాట్లాడుతూ రాజకీయ విలువలతో కూడిన గొప్ప నాయకులు,భావితరాలకు సువర్ణ బాటలు వేసిన దార్శనికులు,ఆధునిక భారత్ కు గట్టి పునాదులు వేసిన మహాత్ములు,తన ముందుచూపుతో దేశమంతా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ తో నేషనల్ హైవేస్ అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప రాజకీయవేత్త భరతమాత సేవకై తన జీవితాన్ని త్యజించిన నాయకుడు దేశం కు గొప్ప ప్రధానమంత్రి అయ్యారు అని కొనియాడారు ఈ కార్యక్రమానికి మండల కార్యకర్తలు అయినా ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు తౌడు మహేష్,జిల్లా ఎస్సీ మోర్చా



జనరల్ సెక్రటరీ సుభాష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నడిసరం మల్లయ్య, మండల సెక్రటరీ అర్వ హరీష్, బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రళయ తేజ, బీజేవైఎం ఉపాధ్యక్షులు %ణతీ%.అరుణ్ కుమార్,బూత్ అధ్యక్షులు బసకొండ మల్లయ్య, సురేష్ గౌడ్, సతీష్ , సకాలి ముత్తెన్న రాజేందర్ గంజి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సమన్వయకర్త

- క్షేత్రస్థాయి పరిస్థితులను వివరించిన జేసీ, జీవీఎంసీ కమిషనర్, నేవీ కమోడర్

**విశాఖపట్టణం, డిసెంబర్ 25(ప్రజాక్షేత్రం):**


జనవరి 04వ తేదీన విశాఖపట్టణం ఆర్.కె. బీచ్ వేదికగా జరిగే నావికాదళ విన్యాసాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేస్తున్న నేపథ్యంలో సంబంధిత పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్యక్రమాల నిర్వహణ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. బుధవారం నగరానికి వచ్చిన ఆయన విశ్వప్రియ ఫంక్షన్ హాలు, ఆర్కే బీచ్ కు అభిముఖంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన వేదికను జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, నేవీ కమోడర్ హ్యాపీ మోహన్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.



నాలుగో తేదీ సాయంత్రం కార్యక్రమం జరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి సభాస్థలికి చేరుకునే దగ్గర నుంచి తిరుగుపయనమయ్యే వరకు సంబంధిత షెడ్యూల్ వివరాలను వెల్లడిస్తూ ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ప్రాథమిక షెడ్యూల్ ప్రకారం ఎయిర్ పోర్టు నుంచి ఎన్.సి.బి.

# 4వేలైన్ రోడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయండి

**దుబ్బాక డిసెంబర్ 25(ప్రజాక్షేత్రం):**



4వేలైన్ రోడ్ల నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు. బుధవారం మెదక్ జిల్లాలోని పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి పాపన్నపేట మండలంలోని ఏడుపాయల అమ్మవారి ఆలయానికి విచ్చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలోని రోడ్డు పనుల విస్తీర్ణకు దుబ్బాక మండలం హబ్షీపూర్ చౌరస్తా నుంచి దుబ్బాక అంబేద్కర్ చౌరస్తా వరకు 4వేలైన్ రోడ్డు నిర్మాణానికి రూ. 20 కోట్లు,శిలాజీ నగర్ నుంచి ఏనుగుర్తి, బొప్పాపూర్ మీదుగా వెళ్లే రహదారి నిర్మాణానికి రూ. 40 కోట్ల నిధుల మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# అలరించిన 'బుట్ట బొమ్మ'

- మద్దిలపాలెంలో బొమ్మన వారి శారీస్టోర్ ప్రారంభం



**విశాఖపట్నం, డిసెంబర్ 25(ప్రజాక్షేత్రం):**

వస్త్ర వ్యాపార రంగంలో 93ఏళ్ల అనుభవం ఉన్న 'బొమ్మన' సంస్థ విశాఖలోని మద్దిలపాలెంలో మరో శాఖ గా శ్రీ బుట్ట బొమ్మ పేరిట శారీ స్టోర్ ను బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు సంస్థ అధినేత బొమ్మన సత్యరాజ్ కుమార్ కుటుంబ సభ్యులు శారీ స్టోర్ ను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. నమ్మికకు, నాణ్యతకు ప్రాధాన్యత ను ఇస్తూ ఆధునిక డిజైన్ల తో కూడిన అన్ని చీరలు బుట్ట బొమ్మ శారీ స్టోర్ లో లభ్యమవుతాయన్నారు. 93 ఏళ్ళు గా బొమ్మన కుటుంబాన్ని ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారని వారి అభిరుచికి అనుగుణంగా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చేరువ చేసేందుకే 'బుట్ట బొమ్మ'ను ప్రారంభించామని తెలిపారు. 'బుట్ట బొమ్మ' అధినేత బొమ్మన మణిరాజ్ కుమార్ మాట్లాడుతూ సంప్రదాయం ఉట్టిపడేలా గద్వాల్, కంచి, ధర్మవరం వంటి చీరలు అందుబాటు ధరల్లో లభ్య మవుతాయన్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించేలా వస్త్రాలను ఇక్కడ విక్రయించనున్నట్లు తెలిపారు. బొమ్మన సిల్క్స్ అధినేత బొమ్మన యువరాజ్ కుమార్ మాట్లాడుతూ వస్త్ర వ్యాపారాన్ని తమ కుటుంబం తరాలు గా కొనసాగిస్తుందని, వారి బాటలో తాము కూడా విలువలతో షో రూంలు నడుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మన సునీత, బొమ్మన సంజన, బొమ్మన చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా ప్రార్ధనలు చేయండి ఎంఎల్ఏ జారె


- దైవసేవకులకు సూచించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట డిసెంబర్ 25 (ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రంలోనిజగ్గారం, అంకంపాలెం, గండుగులపల్లి పట్వారిగూడెం గ్రామపంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో వివిధ చర్చిలలో జరుగుతున్న మేరీక్రిస్మస్ వేడుకలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పార్ధనలలో పాల్గొన్నారు.మేరీక్రిస్మస్ ను ఉద్దేశించి ప్రసంగిస్తూ సర్వమానవాళికి శాంతి సందేశమిచ్చిన యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ముందుగా క్రైస్తవ సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ మార్గంతో ప్రతిఒక్కరి మనసు జయించవచ్చని తన జీవితంద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ ప్రతిమనిషికి మేలు చేయడమే మనందరి కర్తవ్యం అన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని మనందరి జీవితాలలో వెలుగులు నింపుకుందాం అన్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా ప్రత్యేక ప్రార్ధనలు చేయాలని దైవసేవకులకు సూచించారు.

# అయ్యప్ప దర్శనానికి 12 గంటల సమయం




**ప్రజాక్షేత్రం వెబ్ డెస్క్:**

శబరిమలలో అయ్యప్ప దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. నిత్యం వేలాది మంది స్వాములు స్వామి దర్శనం కోసం బారులు తీరుతున్నారు. అయ్యప్ప స్వామి దర్శనానికి 12 గంటలకు పైగా సమయం పడుతోంది. ఈ రోజు, రేపు భక్తులను పరిమితంగా దర్శనానికి అనుమతి ఇస్తున్నట్లు టీడీబీ ప్రకటించింది. ఈ రోజు అయ్యప్ప స్వామికి థంక అంకి ఉత్సవంగా తీసుకుని వచ్చిన నగలతో అలంకరిస్తారు. గురువారం వార్షిక మండల పూజకు సర్వం సిద్ధం చేశారు. అయ్యప్ప శరణుఘోషతో శబరిమల పరిసరాలు ప్రతిధ్వనిస్తున్నాయి. క్యూ లైన్లు కిలోమీటర్ల మేర భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి.

# కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మోదీ

**న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం**

కేన్-బేట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాండ్వా జిల్లాలో ఏర్పాటు చేసిన ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కూడా ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. కేంద్ర జలవనరుల మంత్రి సీఆర్ పాటిల్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేన్-బేట్వా నదుల నుంచి తీసుకువచ్చిన నీటి కలశాలను ప్రధాని మోదీకి అందజేశారు. అయితే ఆ కలశాల్లో ఉన్న నీటిని.. ప్రాజెక్టుకు చెందిన నమోనా మోడల్‌పై ప్రధాని మోదీ పోశారు. మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాలకు చెందిన 44 లక్షల మందికి, యూపీకి చెందిన 21 లక్షల మందికి.. నదీ అనుసంధానం ప్రాజెక్టుతో తాగునీటిని అందించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం 44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. రెండు వేల గ్రామాల్లోని 7.18 లక్షల వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందనున్నాయి.

## మెదక్ చర్చిలో శతాబ్ది ఉత్సవాలు



హైదరాబాద్,ప్రజాక్షేత్రం

మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ దైవ వాక్యాన్ని అందించారు. వందేండ్ల మహా దేవాల యంలో ప్రతిష్ట మహోత్సవం జరుపుకుంటున్నందుకు అందరం ధన్యులమని తెలిపారు. దివ్యమైన ఈ మహా దేవాలయంలో 1924 డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు జరిగా యని చెప్పారు. తాజాగా వందేండ్ల వేడుకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో అందరం భాగస్వా మ్యులు అయినందుకు ధన్యులమని అన్నారు. ఆసియా ఖండంలోని అతి పెద్దదైన రెండో చారిత్రాత్మక దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రూబెన్ మార్క్ తెలిపారు. మన జీవితంలో ఇది ఒక ఒక మైలు రాయి అని పేర్కొన్నారు. జ్ఞానులు ఏసుక్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించా లని సూచించారు. లోక రక్షకుడిగా నన్ను రక్షించడానికి ఏసు వచ్చాడు.. సమస్త మానవాళికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని అన్నారు. 'బెత్లెహెంలో దావీదు వంశంలో ఏసు జన్మించా డు. ఏసును కలిగిన బిడ్డలు నిస్వార్థంగా ఆలోచించాలి. స్వార్థ లోకంలో ప్రతిది నాది అనే ఆలోచనతో ఉంటున్నారు. ప్రతి ఒక్కరు స్వార్థమైన ప్రార్థనలు చేయాలి. స్వార్థం మరియమ్మలో లేదు. ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ బతకాలి.' అని సూచించారు.

## భరతజాతి గర్వించదగ్గ నేత అటల్ బిహారీ వాజ్‌పేయి

- వాజ్‌పేయికి నివాళి అర్పించిన ఏపీ సీఎం



అమరావతి,ప్రజాక్షేత్రం

భరత జాతి గర్వించదగిన నేత భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు ఘననివాళులు అర్పించారు. ఢిల్లీలోని 'సదైవ్ అటల్' స్మారక చిహ్నం వద్ద మాజీ ప్రధానికి ఘటన నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్, ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, పలువురు కేంద్ర మంత్రులు సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అటల్ బిహారీ వాజ్ పేయిని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. దేశానికి వాజ్ పేయి చేసిన సేవలు స్మరించుకున్నారు. గతంలో ఆయనతో దిగిన ఫొటోను షేర్ చేశారు. "భారతజాతి గర్వించదగిన నేత, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఘననివాళులు అర్పిస్తున్నా. దేశగతిని మార్చిన వాజ్ పేయి దూరదృష్టి కారణంగానే నేడు ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడుతోంది. అన్ని రంగాల్లో వృద్ధి సాధిస్తూ సగర్వంగా తలెత్తుకు నిలబడుతోంది. 'నేషన్ ఫస్ట్' అని ఎప్పుడూ భావించే ఆయనతో కలిసి పనిచేసిన అనుభూతి నాకు చిరకాలం గుర్తుండిపోతుంది. దేశం గురించి ఆయన ఆలోచించే తీరు విలక్షణమైనది. దానికి ఆధునికత, సాంకేతికత జోడించాలని సూచించినప్పుడు, సంస్కరణల గురించి ప్రతిపాదనలు చేసినప్పుడు ఆయన స్పందించిన తీరు నేను ఎన్నటికీ మరచిపోలేను. రాజనీతిజ్ఞులు, ప్రాత:స్మరణీయులు భారతదేశ ముద్దుబిడ్డ అటల్ జీకి ఘన నివాళి అర్పిస్తున్నా" అంటూ ట్వీట్ చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



అమరావతి,ప్రజాక్షేత్రం

భవానీ దీక్షల విరమణ చివరి రోజు కావడంతో విజయవాడలోని ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భవానీ భక్తులు కృష్ణానది ఒడ్డున స్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్ని క్యూలైన్‌లల్లో ఆలయ అధికారులు భక్తులకు ఉచిత దర్శనం కల్పించారు. క్యూలో నిలుచున్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వివరించారు. అమ్మవారి దర్శనం అనంతరం భవానీ ఘాట్, పున్నమి ఘాట్, సీతమ్మవారి పాదాల సమీపంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక కేశఖండన శాల వద్ద దీక్షాదారులు తలనీలాలు సమర్పించుకున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భవానీలు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. భవానీ దీక్షాదారులు వయసుతో తారతమ్యం లేకుండా ఏడు కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేశారు. భవానీలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఆలయ ఈవో రామారావుతో పాటు విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, సంబంధిత శాఖల అధికారులు సెంట్రల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి భక్తుల రద్దీ, దర్శనాలు, ఇతర సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 21న ప్రారంభమైన దీక్షల విరమణ బుధవారంనాటితో ముగుస్తుంది.

## పార్శిల్‌లో డెడ్‌బాడీ కేసును ఛేదించిన పోలీసులు

- అమాయకుడిని హత్య చేసిన నిందితుడు
- అన్ని కోణాల్లో కేసు పరిశీలిస్తున్న పోలీసులు



పశ్చిమగోదావరి ప్రజాక్షేత్రం

ఏపీలో డెబ్‌బాడీ పార్శిల్ కేసు అనేక మలుపులు తిరుగుతూ తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. మొదట్లో సాగి తులిసి అనే మహిళ ఇంటికి డెడ్‌బాడీ పార్శిల్ రావడం తీవ్ర కలకలం రేపగా.. అసలు ఈ డెడ్ బాడీ ఎవరిది?.. ఎవరు హత్య చేశారు? అనేదానిపై పోలీసులు లోతైన విచారణ జరిపారు. చివరకు డెడ్ బాడీ ఎవరిదో గుర్తించారు. అలాగే నిందితుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే డెడ్ బాడీ గురించి పోలీసులు చేపట్టిన విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పనికోసం వచ్చిన వాడిని హతమార్చడాన్ని ఎవరూ జీర్ణించుకోలేని పరిస్థితి. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం యండగండిలో సాగి తలసి అనే మహిళ ఇంటికి పార్శిల్ వచ్చింది. దాన్ని తెరిచి చూడా అందులో ఉన్నదాన్ని చూసి సదరు మహిళ షాక్‌కు గురైంది. పార్శిల్‌గా డెడ్‌బాడీ రావడంతో మహిళ పోలీసులకు సమాచారం అందించింది. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు డెడ్‌బాడీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే మృతదేహాన్ని గుర్తించడంలోనూ పోలీసులు పురోగతి సాధించారు. పార్శిల్‌గా వచ్చిన డెడ్‌బాడీ కాళ్ల గ్రామానికి చెందిన పర్లయ్యదిగా గుర్తించారు. అలాగే పర్లయ్యను హత్య చేసింది తులసి సోదరి భర్త శ్రీధర్ వర్మగా నిర్ధారించారు. ఈ క్రమంలో శ్రీధర వర్మ కోసం తీవ్రంగా గాలించిన పోలీసులు చివరకు అతడిని పట్టుకుని రహస్యంగా విచారణ చేపట్టారు. అయితే నిందుతుడు శ్రీధర్ వర్మ గురించి విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. శ్రీధర్ వర్మకు మూడు పేర్లు, ముగ్గురు భార్యలు ఉన్నట్లు తెలిసింది. శ్రీధర్ వర్మ రెండో భార్య అక్క సాగి తులసితో ఆస్థి వ్యవహారానికి సంబంధించి గొడవు నడుస్తున్నాయని.. ఈ క్రమంలో ఆమెను బెదరించడానికి పక్కా స్కెచ్‌తో పర్లయ్యను హత్య చేసి పార్శిల్‌గా పంపించినట్లు బయటపడింది. అయితే హత్య విషయంలోనూ నిందుతుడు ముందగానే పెద్ద ప్లాన్ వేసుకున్నాడు. ఇందులో భాగంగా రెండు శవపేటికలను తయారు చేయించాడు. అలాగే రోజు వారీ కూలీలైన పర్లయ్య, రాజులను పని ఇప్పిస్తానంటూ తీసుకెళ్లాడు. ముందుగా అనుకున్న ప్రకారం వారిలో ఒకరిని చంపి పార్శిల్ చేయాలని భావించాడు. అయితే రాజుకు కుటుంబసభ్యులు ఉన్నందును అతడిని చంపితే గొడవలు అవుతాయని భావించిన శ్రీధర్ వర్మ.. పర్లయ్యను చంపాలని నిర్ణయించుకున్నాడు. పర్లయ్యకు కుటుంబసభ్యుల ఉన్నా వారు పట్టించుకోరని భావించిన శ్రీధర్.. అనుకున్న ప్రకారం పర్లయ్యను హతమార్చాడు. ఇదంతా మూడో భార్య ఇంట్లోనే జరిగినట్లు తెలుస్తోంది. మూడో భార్య ఇంట్లో పర్లయ్యను హత్య చేసి ఆపై తాను ముందు సిద్ధం చేసిపెట్టుకున్న శవపేటికలో మృతదేహాన్ని ఉంచాడు. స్వయంగా శ్రీధర్ వర్మనే కారులో పార్శిల్‌ను తీసుకెళ్లి తులసి ఇంట్లో పెట్టి.. ఓపెన్ చేసి పరారైనట్లు స్థానికులు చెబుతున్న మాట. అయితే ఈ మొత్తం వ్యహారంలో శ్రీధర్ వర్మ మూడో భార్య ప్రమేయం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు పర్లయ్య మృతిపై కాళ్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివాదరహితుడిగా ఉన్న పర్లయ్యను ఇంత దారుణంగా హత్య చేయడంతో వారు తట్టుకోలేకపోతున్నారు. అమాయకుడిని అన్యాయంగా చంపేశారని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అలాగే మూడో భార్య ఇంట్లో మరో శవపేటికను కూడా పోలీసులు గుర్తించారు. అసలు ఇంకో శవపేటికను శ్రీధర్ వర్మ ఎందుకు తీసుకువచ్చాడనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అలాగే నిందితుడి ఇంట్లో పోలీసులు సెర్చ్ చేయగా చేతబడి చేసే సామాగ్రి కూడా లభించడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు శ్రీధర్ వర్మ వృత్తి ఏంటి అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ముఖ్యంగా తులసిని ఆస్తి కోసమే బెదిరించడానికి ఎలాంటి సంబంధం లేని పర్లయ్యను ఎందుకు హత్య చేశాడు అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. అలాగే ఒకరిని హత్య చేయాలని భావించిన శ్రీధర్ వర్మ.. రెండు శవ పేటికలను ఎందుకు తయారు చేయించాడు? శ్రీధర్ వర్మ టార్గెట్ మరొకరు ఉన్నారా? కేవలం తులసిని బెదిరించడానికే ఇంత స్కెచ్ వేశాడా? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు పోలీసుల విచారణకు శ్రీధర్ వర్మ సహకరించడం లేదని.. పోలీసులు వేస్తున్న ప్రశ్నలకు శ్రీధర్ వర్మ సరైన సమాధానాలు చెప్పడం లేదని తెలుస్తోంది. మొత్తానికి డెడ్ బాడీ పార్శిల్ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. ఇందులో ఎవరెవరు ఉన్నారనే దానిపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.

## గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి

- విఆర్‌వో, విఎవోలతో మళ్లీ గాడిన పడేసే యత్నం

హైదరాబాద్, ప్రజాక్షేత్రం

పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దుతో తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. రికార్డులకు భద్రత లేకుండా పోయింది. భూముల లెక్కాపత్రం లేదు. జమాబందీ వల్ల భూములు, ప్రభుత్వ ఆస్తులకు లెక్క గట్టేవారు. సరిహద్దులు పక్కాగా ఉండేవి. కానీ అవన్నీ దెబ్బతిన్నా, వాటిని రక్షించే ప్రయత్నం చేయడం లేదు. కెసిఆర్ హయాంలో విఆర్‌వో వ్యవస్థ రద్దుతో ఉన్నది కూడా మాయం చేశారు. దీంతో తెలంగాణలో భూదోపిడీ కేసులు పెరిగాయి. ప్రభుత్వ, దేవాదాయ, అసైన్డ్ భూములు మాయమయ్యాయి. దీనికి సమాధానం చెప్పకుండా ధరణి పేరుతో మరింతగా దోపిడీ చేశారు. ఈ క్రమంలో మళ్లీ గ్రామీణ రెవెన్యూ వ్యవస్థకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ధరణిని రద్దు చేస్తూ భూ భారతి చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టంలో భాగంగా వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ శాఖలో సంస్కరణల పేరిట వీఆర్ఏ, వీఆర్వో లాంటి కీలక వ్యవస్థను రద్దు చేసింది. వాటి స్థానంలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసి రిజిస్ట్రేషన్లు కొనసాగించారు. ఆ సమయంలో వీఆర్వోలు, వీఆర్ఏ లను ఇతర శాఖలకే కేటాయించారు. ఆ సమాచారాన్ని సేకరించి అర్హత ఉన్న ఉద్యోగులను తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా విధుల్లోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిసెంబర్ 28 నెలలోగా అందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పెట్టాలని తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో మొత్తం 10,911 వరకు రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న వీఆర్ఏ, వీఆర్వోలను ఇతర శాఖల్లోకి బదిలీ చేశారు. వారిని తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు మొదలైంది. వారికి తిరిగి వీఆర్ఏ, వీఆర్వోలుగా పోస్టింగ్ ఇచ్చే అవకాశం ఉంది. లేకపోతే రెవెన్యూ శాఖలో కాంగ్రెస్ ప్రభుత్వం వేరే ఏదైనా కొత్త పేరుతో వారికి తిరిగి రెవెన్యూ అధికారులుగా పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈ మేరకు భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. డిగ్రీ అర్హత ఉన్న మాజీ వీఆర్ఏ, వీఆర్వోలను రెవెన్యూ శాఖలో గతంలో నిర్వహించిన విధులు అప్పగించనున్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వీఆర్వో వ్యవస్థను పునరుద్ధించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వీఆర్వో అధికారిని నియమించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దాంతో పాత ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకునే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ నెల 28 వరకు వీఆర్వోలు, వీఆర్ఏల పునరుద్ధరణకు గడువు విధిస్తూ తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వో, వీఆర్ఏలను తిరిగి అదే పోస్టుల్లోకి తీసుకోవడంతో పాటు రెవెన్యూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. జూనియర్ రెవెన్యూ అధికారి పేరుతో ప్రతి గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తద్వారా భూమి సమస్యల పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు. ధరణి కారణంగా వేలాది మంది భూములు కోల్పోయారని, అందులో జరిగిన తప్పిదాలను గుర్తించి సమస్య పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారు.

## పంచాయితీ ఎన్నికల హడావిడి



- రిజర్వేషన్లపై అభ్యర్థుల్లో గుబులు

నిజామాబాద్,ప్రజాక్షేత్రం

గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. మరోవైపు పంచాయతీ రిజర్వేషన్లు స్థానిక పార్టీ నేతలను టెన్షన్ పెడుతు న్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరితో సర్పంచ్ పదవీ కాలం ముగియగా అప్పటి నుంచి పల్లెల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో యంత్రాంగంతో పనులు చేయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా పంచాయతీ ఎన్నికలకు రెడీ అయిం ది. బీసీ రిజర్వేషన్ పెంచడానికి కులగణన చేపట్టి బీసీ కమిషన్, డెడికేటెడ్ కమిషన్ను అపాయింట్ చేసింది. ప్రతి పనీ పార్టీలకు తెలిసేలా పారదర్శకంగా చేస్తున్నా రు. నోటిఫికేషన్ వచ్చే టైంకు అన్నీ సిద్ధం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇసి అందుతున్న ఆదేశాలను ఎప్పటికప్పుడు గ్రౌండ్‌లో అమలు చేస్తూ రిపోర్టు పంపుతున్నారు. రిజర్వేషన్‌లు ఎలా ఉంటా యోనని రాజకీయ పార్టీల్లో చర్చ జరుగుతోంది. పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తారు. బ్యాలెట్ పూపర్ పై సింబల్స్ మాత్రమే ఉంటాయి. వాటిపై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఉండవు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులే తమకు కేటాయించిన గుర్తులు ప్రచారం చేసుకుంటారు. నిబంధనలను అనుసరించి ఇప్పుడు మొత్తం 30 గుర్తులతో బ్యాలెట్‌లు రూపొంద నున్నాయి. గత ఎలక్షన్‌లో బ్యాలెట్‌పేపర్ల కోసం ఉపయోగించిన బాక్స్‌ల రిపేర్లకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జడ్పీ ఆఫీస్?లో భద్రపర్చిన పోలింగ్?బాక్స్ ల్లో అదనంగా ఉన్నవాటిని వారం కింద పొరుగు జిల్లాలకు తరలించారు. పెంచిన15 గ్రామ పంచాయతీలు కలిపి జిల్లాలో మొత్తం 545 పంచాయతీలు, 5,022 వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయి. ఓటర్లుగా 8,30,580 తేలారు. వారిలో పురుషులు 3,87,017, మహిళలు 4,43,548, ఉన్నారు. ప్రతి 600 మందికి ఒక పోలింగ్ సెంటర్ చొప్పున మొత్తం 5,053 సెంటర్లను ప్రకటించారు. ఆ లిస్టును ఎంపీడీవో, గ్రామ పంచాయతీ ఆఫీసుల్లో అంటించారు. ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సౌకర్యాలు కల్పిస్తారు.

## శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు

- మకరజ్యోతి నాటికి పెరగనున్న సంఖ్య



తిరువనంతపురం,ప్రజాక్షేత్రం

శబరిమలలో అయ్యప్ప భక్తులు హరిహర సుతుడు అయ్యప్ప దర్శనం కోసం పోటెత్తు తున్నారు. రోజులో వేలాది మంది స్వాములు అయ్యప్పను దర్శనం కోసం బారులు తీరుతున్నారు. మకరజ్యోతికి ముందే దర్శనాలకు భక్తులు పోటెత్తారు. దీంతో పంబాతీరం భక్త జనసంద్రంగా మారింది. శబరిమలకు రికార్డు స్థాయిలో అయ్యప్ప భక్తులు పోటెత్తుతున్నారు. శరణుఘోషతో శబరిమల ప్రతిధ్వనిస్తోంది. కిలో మీటర్ల మేర క్యూ లైన్లు కిక్కిరిసిపోతు న్నాయి. అయ్యప్ప దర్శనం కోసం 12 గంట లకు పైగా సమయం పడుతోంది. సన్నిధా నాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య రోజుకు లక్ష వరకు ఉంటోందని అంచనా. అయ్యప్ప నెల దర్శనం, నక్షత్ర దర్శనాల కోసం భక్తులు ముందుస్తుగా రిజర్వేషన్ చేసుకుని తరలివచ్చారు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం30,78,050 మంది భక్తులు శబరిమలను సందర్శించారు. గతేడాది కంటే ఈసారి 4, 45,000 మంది భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రద్దీ అంత కంతకూ పెరుగుతూనే ఉంది. ఇకనుంచి రోజురోజుకూరద్దీ మరింత పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే కిలోమీటర్ల మేర క్యూ లైన్‌లు కిటకిటలాడుతున్నాయి. రెండు మూడు రోజుల క్రితం వరకు భక్తుల సంఖ్య 80 వేల వరకు ఉండేది. క్రమంగా భక్తుల సంఖ్య లక్షవరకు చేరు కుంటోంది. కానీ ఏర్పాట్లు ఆ స్థాయిలో లేకపోవడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రద్దీ వేల సంఖ్యలో ఉంటే క్రమబద్ధీకరించడానికి పోలీసుల సంఖ్య వందల్లో కూడా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కేరళ ప్రభుత్వం ఆదేశించినా.. పోలీసులకు –దేవస్థానంకు మధ్య సమన్వయం కొరవడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడే ఇలా వుంటే మకర జ్యోతి నాటికి పరిస్థితి ఏంటన్నది చర్చగా మారింది. మొత్తంగా అయ్యప్పల రాక రోజురోజుకూ పెరుగుతోంది.

# బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ పాలక వర్గం

- పురంధేశ్వరి సమక్షంలో చేరిన ఛైర్మన్
- అవినీతిరహిత పాలన అందిస్తున్న బిజెపి
- మరో రెండు పర్యాయాలు అధికారం బిజెపిదే
- ఎంపి పురంధేశ్వరి స్పష్టీకరణ



రాజమండ్రి,ప్రజాక్షేత్రం

విశాఖ డెయిరీ పాలక వర్గం బీజేపీలో చేరింది. రాజమండ్రిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో డెయిరీ ఛైర్మన్ ఆడారీ ఆనంద్‌తో పాటు డైరెక్టర్లు యలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి బీజేపీ కండువాలను కప్పుకున్నారు. రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి ఆడారి ఆనంద్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. వారి తండ్రితో మా నాన్నకు అవినాభావ సంబంధం ఉందన్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత సిద్ధాంతం, క్రమశిక్షణ అవలంబిస్తూ వారి ప్రాంతంలో పార్టీని బలోపేతం చెయ్యడానికి కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోడీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, అలాగే దృఢ నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అంటూ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో కూడా బీజేపీని ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 11వ ఆర్థిక శక్తి గా ఉన్న దేశాన్ని 5వ ఆర్థిక శక్తిగా ప్రధాని మోడీ తీర్చిదిద్దారన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ట్రైబల్ మహిళను రాష్ట్రపతి చేసిన బీజేపీ.. మహిళలను ఎంతగా గౌరవిస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలకు బీజేపీ శ్రీకారం చుట్టిందన్నారు. స్వతహాగా బీజేపీలో ప్రజలు చేరుతున్నారని.. 25 లక్షల మంది ప్రజలు పార్టీలో చేరారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. చిటికెడు మట్టి కూడా గత ప్రభుత్వం విదల్చలేదని విమర్శించారు. రాష్ట్రానికి పన్ను రాయితీలు, అమరావతి నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. గడిచిన 5 ఏళ్లలో రాక్షస విధ్వంసకర పాలన చూశామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కచ్చితంగా ఏపీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. సుపరిపాలన అందించడం వల్లే బీజేపీని వరుసగా మూడుసార్లు ప్రజలు గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. బీజేపీని మరో రెండు మూడు సార్లు అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బీజేపీకి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు బీజేపీని సమర్థించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం సభలో ఎంపీ పురంధేశ్వరి మాట్లాడారు. కండువా వేసుకోవడమే కాదు.. బాధ్యతలు కూడా తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బీజేపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా రూపుదిద్దుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆమె క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వాజ్‌పేయ్ జన్మదినోత్సవం రోజున చేరికలు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి నాంది అంటూ ఆమె వ్యాఖ్యానించారు. వాజ్‌పేయ్ జీవిత ప్రస్థానంలో దేశాభివృద్ధికి, పార్టీ ఎదుగుదలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహనీయుల ఆశయాలను, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టిన రోజు వారికి అర్పించే నిజమైన నివాళులు అంటూ పేర్కొన్నారు. రాజకీయ ప్రజా జీవితంలోకి వచ్చే ప్రతి ఒక్కరూ వాజ్‌పేయ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచే విధంగా సర్వ శిక్షా అభియాన్ ద్వారా ఉచిత విద్యను ప్రవేశపెట్టిన మహనీయుడు వాజ్‌పేయ్ అంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల సభ్యత్వాలను బీజేపీ నమోదు చేయగలిగిందని వెల్లడించారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు



హైదరాబాద్,ప్రజాక్షేత్రం

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బంజారాహిల్స్ పోలీసులు నోటిసులు ఇచ్చారు. గురువారం ఉదయం 10 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటంకం కలిగించారనే కేసులో విచారణకు హాజరుకావాలని ఈ నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై ఈ నెల 4వ తేదీన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు 20మంది అనుచరులపై సైతం కేసు నమోదైంది. విధులను అడ్డగించడంతో పాటు బెదిరింపులకు దిగారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి కలిసి తన ఫోన్‌ని ట్యాప్ చేస్తున్నారని.. వీరిద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఈ నెల 4వ తేదీన పాడి కౌశిక్ రెడ్డి పీఎస్‌కి వెళ్లారు. బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయం ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని.. తాను స్టేషన్‌కు వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని.. సీఐ సైతం వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తే తనతో పార్టీ కార్యకర్తలు ప్రశ్నించానని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. డీజీపీ కన్నా ఎక్కువ ప్రోటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని .. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపారు

- పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ : నరేందర్‌రెడ్డి



హైదరాబాద్,ప్రజాక్షేత్రం

కావాలనే సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమంగా కేసు పెట్టి జైలుకు పంపించారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు. రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడమంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.

## ఆర్మీ ఆఫీసర్, బ్రిగేడియర్ అమితాబ్ జా మృతి పట్ల యూఎన్ జనరల్ సెక్రటరీ నివాళి

న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం




ఐక్యరాజ్యసమితికి చెందిన పీస్‌కీపింగ్ దళంలో కమాండర్‌గా చేస్తున్న భారతీయ ఆర్మీ ఆఫీసర్, బ్రిగేడియర్ అమితాబ్ జా ఇటీవల ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన మృతి పట్ల యూఎన్ ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ నివాళి అర్పించారు. సంక్లిష్టమైన సిరియా-ఇజ్రాయిల్ సరిహద్దు సమీపంలో యూఎన్ పీస్‌కీపింగ్ ఫోర్స్‌కు అమితాబ్ జా నాయ కత్వం వహించారు. యూఎన్ డిస్‌ఎంగేజ్మెంట్ అబ్జర్వర్ ఫోర్స్‌కు తాత్కాలిక కమాండర్‌గా చేశారాయన. అయితే ఆయన ఆకస్మికంగా మృతి చెందడం పట్ల సెక్రటరీ జనరల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సిరియాలో అసద్ ప్రభుత్వం కూలిన సమయంలో.. యూఎన్డీ ఓఎఫ్‌కు యాక్టింగ్ ఫోర్స్ కమాండర్‌గా అమితాబ్ చేశారు. గత ఏడాది ఏప్రిల్‌లో డిప్యూటీ ఫోర్స్ కమాండ ర్‌గా చేరారు. అయితే సిరియాలో సంక్షోభం ఏర్పడిన సమయంలో ఆ దళానికి ఆయన యాక్టింగ్ చీఫ్‌గా చేశారు. యూఎన్‌డీఓఎఫ్ దళాన్ని 1974లో ఏర్పాటు చేశారు. భద్రతా మండలి ఆధ్వర్యంలో ఆ దళం .. ఇజ్రాయిల్, సిరియా సరిహద్దుల్లో కాల్పులవిమరణ చేపట్టేలా చూసుకుంటుంది. యూఎన్డీఓఎఫ్ దళంలో 201 మంది భారతీయ సైనిక సిబ్బంది ఉన్నది. ఆ దళంలో వివిధ దేశాలకు చెందిన 1117 మంది సైనికులు ఉన్నారు.

## బీజేపీ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదు

**: రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్**

న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం



భారతీయ జనతా పార్టీపై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీకి పిచ్చిపట్టిందని, ఆ పార్టీ నేతల బుర్రలు పనిచేయడం లేదని ఫైరయ్యారు. 'మహిళా సమ్మాన్ యోజన ' పథకం అమలులో లేదని, ఇకముందు కూడా అమలు చేయబోవడం లేదని ఢిల్లీకి చెందిన మహిళాశిశు సంక్షేమ శాఖ మంగళవారం ఒక పబ్లిక్ నోటీస్‌ను విడుదల చేసింది. దీనిపై బీజేపీ విమర్శలు గుప్పిస్తుండటంతో సంజయ్ సింగ్ స్పందించారు. బీజేపీ ఒక అబద్ధాలకోరు పార్టీ అని, ఆ పార్టీ పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆప్ నేత మండిపడ్డారు. బీజేపీ నేతల ఒత్తిడికి తలొగ్గి, ప్రభుత్వాన్ని బదనాం చేసేలా పబ్లిక్ నోటీస్ విడుదల చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలను నమ్మబోరని చెప్పారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, బీజేపీ మాత్రం కేంద్రంలో ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విమర్శించారు. 'బీజేపీకి పిచ్చిపట్టింది. బీజేపీ నేతల మెదళ్లు పనిచేయడంలేదు. బీజేపీ నేతల ఒత్తడికి తలొగ్గి తప్పుడు పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటాం. కేజ్రీవాల్ ఢిల్లీ సీఎంగా.. ఉచిత విద్యుత్, ఉచిత తాగునీరు, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చారు. కేజ్రీవాల్ ఇచ్చిన హామీ మేరకు మహిళా సమ్మాన్ యోజన పథకం కూడా అమల్లోకి వస్తుంది. ఈ పథకం కేవలం హామీ కాదు. ఒక గ్యారంటీ' అని చెప్పారు. 'భారతీయ ఝూటా పార్టీ (బీజేపీని ఉద్దేశించి) ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చింది. విదేశీ బ్యాంకుల్లో ఉన్న బ్లాక్ మనీని బయటికి తీసుకొస్తామని చెప్పింది. రెండు కోట్ల ఉద్యోగ నియామకాలు చేపడుతామని ప్రచారం చేసింది. ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమచేస్తా మని తెలిపింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీని కూడా బీజేపీ నెరవేర్చలేదు. దేశాన్ని నాశనం చేశారు. పైగా వాళ్లు అబద్ధాలు ప్రచారం చేస్తారు. వాళ్ల అబద్ధాలను జనం నమ్మే పరిస్థితిలో లేరు' అని సంజయ్ సింగ్ అన్నారు.

## ఏసుక్రీస్తు మార్గంలో పయనించాలి : జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, ప్రజాక్షేత్రం



ఏసుక్రీస్తు చూపిన మార్గంలో అందరూ పయనించి ప్రేమ, కరుణ ఇతరుల పట్ల చూపించాలని, అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు.

## ఏపీలో కూడా టికెట్లను పెంపుదల చేయొద్దు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



అమరావతి, ప్రజాక్షేత్రం

తెలంగాణ తరహాలో ఏపీలో కూడా టికెట్ల ధరల పెంపునకు, బెనిఫిట్ షోలకు అనుమతులు ఇవ్వద్దని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. పెద్ద హీరోల సినిమాలకు టికెట్ల ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచడం పరిపాటిగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ప్రేక్షకుల జేబులు కొల్లగొట్టడమేనని అభిప్రాయపడ్డారు. అందుకే టికెట్ ధరలను పెంచడం, బెనిఫిట్ షోలకు అనుమతించే విధానాలను సీపీఐ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి కె.రామకృష్ణ ఓ లేఖ రాశారు. పెద్ద హీరోల సినిమాలకు టికెట్ల ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచుతూ, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతినిస్తూ జీవోలు జారీ చేడయం పరిపాటిగా మారిందని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఇది ప్రేక్షకుల జేబులను కొల్లగొట్టడమే అని అభిప్రాయపడ్డారు. పెద్ద హీరోల సినిమాలను కొన్ని నిర్మాణ సంస్థలు పోటీపడి వందల కోట్ల రూపాయల భారీ బడ్జెట్లతో, ఏళ్ల తరబడి చిత్రీకరిస్తున్నాయని అన్నారు. కనీస సామాజిక స్పృహలేని ఆయా సినిమాల కలెక్షన్ల కోసం టికెట్ ధరలను పెంచాల్సిందిగా, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతినివ్వాల్సిందిగా నిర్మాణ సంస్థలు ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్నాయని పేర్కొన్నారు. సినిమా రంగానికి తలొగ్గి ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా టికెట్ల ధరలను విపరీతంగా పెంచుకునేందుకు, బెనిఫిట్ షోలు వేసేందుకు అనుమతించాయని చెప్పారు. ఈ విధానాలను సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోవడంపై రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు. రేవతి కుమారుడు శ్రీతేజ ఆపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని అన్నారు. ఈ దుర్ఘటన తర్వాత ఇకపై తెలంగాణలో సినిమా టికెట్ల ధరలను పెంచబోమని, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి ఇవ్వబోమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. తెలంగాణ తరహాలో ఏపీలో కూడా సినిమా టికెట్ల ధరలు పెంచబోమని, ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి ఇవ్వబోమనే ప్రకటన చేయాలని కోరారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



తిరుమల,ప్రజాక్షేత్రం

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 14 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 16 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 67,209 మంది దర్శించుకోగా 22,708 మంది తలనీలాలు సమర్పించుకున్నారు . భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.23 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## ప్రజలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ క్రిస్మస్ శుభాకాంక్షలు



అమరావతి,ప్రజాక్షేత్రం

ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. భారత్‌లోనూ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. తెల్లవారు జామునే పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు చర్చిలకు పెద్దఎత్తున వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా క్రిస్టియన్లు అందరూ చర్చిలకు చేరుకున్నారు. దీంతో ప్రత్యేక పార్థనలు చేస్తున్న పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలు, గొప్పతనాన్ని భక్తులకు వివరిస్తున్నారు. అయితే తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్ సోదరులకు పలువురు ప్రముఖులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ మంత్రి లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సహా కూటమి నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ సైతం చెప్పారు. తెలుగు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సర్వ మానవాళికి శాంతి సందేశం ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండగ దినమని సీఎం చంద్రబాబు అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రేమ మార్గంలో ఎవ్వరి మనస్సునైనా జయించవచ్చని తన జీవితం ద్వారా జీసస్ నిరూపించారని సీఎం కొనియాడారు. క్రీస్తు మార్గంలో నడుస్తూ సాటి మనిషికి మేలు చేయడమే అందరి ముందున్న కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని సీఎం పిలుపునిచ్చారు. సర్వ మానవాళికి మేలు కలగాలని ప్రభువును ప్రార్థిద్దామంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు...క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరించే క్రైస్తవులందరికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సద్భావన, శాంతి అనేవి క్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలని గుర్తుచేశారు. ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ, శాంతి నింపాలని ఆయన ఆకాంక్షించారు.